క్లుప్తంగా

అద్దంకి దయాకర్‌కు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



సన్మానిస్తున్న నాయకులు

నూతనకల్ : శాసన సభ్యుల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన అద్దంకి దయాకర్‌ను శనివారం మండల యువజన కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నల్లెడ తిర్మల్‌రెడ్డి, గుగులోతు బాలాజీ, మనీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్



భానుపురి : తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా సూర్యాపేటకు చెందిన సుంకరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.థామస్ రెడ్డి చేతుల మీదుగా ఈ మేరకు నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్య సలహాదారులు బోయపల్లి యాదయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ఏ.ఆర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్ గౌడ్, రాష్ట్ర నాయకులు బి.నరేందర్, బుడిగ పుల్లయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి



కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఏపీఎస్ చైర్‌పర్సన్, ఎంఈఓ, తదితరులు

సూర్యాపేట : విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలని సూర్యాపేట మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శనివారం సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ బలోపేతం కోసం కృత్రిమ మేధాను ఉపయోగించే కార్యక్రమాన్ని ఏపీఎస్ చైర్‌పర్సన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపర్చేందుకు ప్రభుత్వం ప్రాథమిక, ఉన్నత విద్యలలో అనేక మార్పులు తీసుకొస్తుందని అన్నారు.

21న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్

సూర్యాపేటటౌన్ : ఈ నెల 21న జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో యూత్ పార్లమెంట్-2025 నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వెంకటేశులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా తమ కళాశాలలో జిల్లా స్థాయిలో యూత్ పార్లమెంట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులు వాట్ డస్ వికసిత్ భారత్ మీన్స్ టు యూ అనే అంశం మీద ఒక నిమిషం వీడియో తీసి మై భారత్ పోర్టల్‌లో అప్ లోడ్ చేసి ఈ నెల 16వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 150 మందిని జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారని, అనంతరం రాష్ట్రస్థాయికి 10 మందిని ఎంపిక చేయనున్నట్లు చెప్పారు.

ట్రంప్ దురహంకారానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

భానుపురి : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దురహంకార విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్లగొండ నాగయ్య, రవి పిలుపునిచ్చారు. శనివారం కొత్తబస్టాండ్ చౌరస్తాలో పీవైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర నాయకుడు బండి రవి, జిల్లా ఉపాధ్యక్షుడు వీరబోయిన రమేష్, నాయకులు దూదిపాల ప్రవీణ్, రాజు, రమేష్, సైదులు పాల్గొన్నారు.

18న ఉపాధిహామీ ప్రజావేదిక

ఆత్మకూర్(ఎస్) : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న పనులకు గానూ ఈ నెల 18న మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ హసీం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 ఏప్రిల్ 1నుంచి 2024 మార్చి 31వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై మార్చి 3 నుంచి 17 వరకు అన్ని గ్రామాల్లో సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నీరు లేదాయే.. పంట దక్కదాయే!

- ఎండలు ముదురుతుండడంతో అడుగంటుతున్న భూగర్భజలాలు
- సరిపోను నీరందక ఎండుతున్న వరి చేలు



తిరుమలగిరిలో ఎండిపోతున్న పొలాలు



71 డీబీఎం కాలువకు నిలిచిపోయిన నీళ్లు

తిరుమలగిరి : ఎండలు మండుతున్న కొద్దీ భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయ బోర్లకు నీళ్లు రావడం లేదు. యాసంగి సాధారణ సాగుకు మించి వేసిన పంటలు నీటి తడులు అందక ఎండుతుండటంతో రైతులు కలవరం చెందుతున్నారు. భూగర్భ జల మట్టం పడిపోయి బోర్లలో నీటి లభ్యత తగ్గడంతో నెల, నెలన్నర రోజులలో చేతికొచ్చే పంటలు ఎండుతున్నాయి. తిరుమలగిరి మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో ఇదే పరిస్థితి నెలకొన్నది. నీళ్లు అందకపోవడంతో వరి పొలాలను రైతులు అర్ధాంతరంగా వదిలేస్తున్నారు. కొందరు రైతులు ట్యాంకర్లతో పంటలకు నీటి తడులు అందించి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. పాత బోర్లలో నీళ్లు రావడం లేదని అప్పులు చేసి మరీ కొత్త బోర్లు వేస్తున్న రైతులకు నిరాశే మిగులుతోంది. మండలంలో ఇప్పటికే 1500 ఎకరాలకు పైగా వరి పొలాలు ఎండిపోయినట్లు సమాచారం.

20 రోజులు నీళ్లు వస్తేనే..

అర్వపల్లి : భూగర్భ జలాలు అడుగంటడం, గోదావరి జలాలు అనుకున్న మేర రాకపోవడంతో తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతనకల్, మద్దిరాల మండలాల్లో సాగు నీటి సమస్య జఠిలంగా ఉంది. ఇక తిరుమలగిరి, జాజిరెడ్డిగూడెం, నాగారం, తుంగతుర్తి మండలాల్లో సాగు నీరు లేకపోవడంతో 25 శాతం మేర పంటలు ఎండిపోయాయి. అయితే నీటి పారుదలశాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మరో వారం రోజుల పాటు మాత్రమే నీళ్లు రానున్నాయి. ఈ నెల 17 నుంచి 24 వరకు నీటిని అందించనున్నారు.

మరోవారం పొడగించాలని రైతుల వినతి..

నియోజకవర్గంలో ఎస్సారెస్పీ రెండోదశ కింద 94,291 ఎకరాలకు సాగు నీరు అందించాలనేది లక్ష్యం కాగా ఈ సారి 1.10 లక్షల ఎకరాలు సాగైంది. సాగు విస్తీర్ణం పెరగడం వల్ల నీళ్లు సరిపోకపోవడంతోపాటు ఎండల తీవ్రత కారణంగా పంటలు ఎండిపోతున్నాయి. ప్రస్తుతం వరి పొలాలు పొట్టదశ నుంచి ఈనుతున్నాయి. అయితే మరో 20 రోజుల్లో పంట చేతికందనుంది. నీటి విడుదల షెడ్యూల్ ప్రకారం వారం రోజుల మాత్రమే పూర్తికానుంది. అదనంగా మరో వారం రోజులు గోదావరి జలాలను పొడగించాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నాలుగు ఎకరాల్లో పంట పూర్తిగా ఎండిపోయింది

గత సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా పది ఎకరాలలో వరి పంట వేశాను. కానీ నీరు లేకపోవడంతో నాలుగు ఎకరాల పంటను వదిలేశాను. మిగతా పంటకు కూడా వారంలో రెండుసార్లు మాత్రమే నీటిని అందిస్తున్నాను. ప్రభుత్వం పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.

- ప్రభాకర్‌రెడ్డి, రైతు, తిరుమలగిరి

ఎకరాకు రూ.25వేలు ఖర్చయింది

ఈ యాసంగిలో వరి సాగుకు ఎకరాకు రూ.25 వేల పెట్టుబడి పెట్టాను. తీరా పంట చేతికొచ్చే సమయంలో నీరు అందకపోవడంతో మధ్యలోనే వదిలేయాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి నష్టపరిహారం అందించాలి.

- వెంకన్న, మామిడాల

వైభవంగా సీతారాముల కల్యాణం



ఫణిగిరిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నాగారం : ఫణిగిరిలోని శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారి కల్యాణాన్ని వేదమంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవానికి హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, ఈఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అర్చకులు కూరేశం సంతోష్‌శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు ఎర్ర యాదగిరి, పానుగంటి నర్సింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, గట్టు నర్సింహారావు, గుంటకండ్ల అశోక్‌రెడ్డి, పాశం యాదవరెడ్డి, ఆలకుంట్ల బాలక్రిష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం ఆశయాలను సాధించాలి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భానుపురి : కాన్షీరాం ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దయాకర్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కాన్షీరాం జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకు కిరణ్ కుమార్, ఇన్‌చార్జ్ స్టాలిన్, ప్రధాన కార్యదర్శి రాంబాబు, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షుడు చింత ప్రవీణ్, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకుపల్లి లక్ష్మణ్, తుంగతుర్తి అధ్యక్షుడు అమర్‌నాథ్, హుజూర్‌నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

అర్వపల్లి : వేసవిలో దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి కోరారు. మండల పరిధిలోని కొమ్మాలలో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, మండడి పూర్ణచంద్రారెడ్డి, గంగదెరి శ్రీనివాస్, బచ్చాటి ప్రవీణ్, దల్వాయి శ్రీధర్, ఉదయ్ పాల్గొన్నారు.

వర్గీకరణ చేపట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ



మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పాల్గొన్న నాయకులు

మద్దిరాల : దేశంలోనే ఎస్సీ వర్గకరణ, బీసీ కులగణనకు నాంది పలికిన మొదటి రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన చేసిన సందర్భంగా కృతజ్ఞతపూర్వకంగా తుంగతుర్తిలో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, భువనగిరి, నల్లగొండ ఎంపీలు కిరణ్‌కుమార్‌రెడ్డి, రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతోపాటు ఎస్సీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. స్పీకర్‌పై జగదీష్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. నేడు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ పిలుపు మేరకు అన్ని మండల కేంద్రాల్లో మాజీ సీఎం కేసీఆర్, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పచ్చిపాల సుమతీ వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి, తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, కుతిబుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ము వెంకన్న, పాక అమృతమల్లు, మద్దెల భిక్షపతిగౌడ్, మాన్‌సింగ్, తీగల వెంకన్న, నలమాస ఉపేందర్, తీకుల సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కంఠం, శ్రీనివాస్, దగ్గల మల్లయ్య పాల్గొన్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్

ఆత్మకూర్(ఎస్) : సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్, మత్తు మందులకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డ్, ఓటీపీ వివరాలు అడిగితే ఇవ్వవద్దని సూచించారు. ప్రయాణం చేసేటప్పుడు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ఆడ పిల్లలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఆడపిల్లల రక్షణకు షీటీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో షీటీం ఏఎస్ఐ సాలయ్య, ప్రిన్సిపాల్ షేక్ బిల్‌కుష్‌జిలాని, హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, సిబ్బంది పవన్ కుమార్, మధు, మధుసూదన్ రెడ్డి, అంతయ్య, కళాబృందం ఇన్‌చార్జ్ ఎల్లయ్య, గోపయ్య, కృష్ణ, చారి, గురులింగం పాల్గొన్నారు.

కృతజ్ఞత సభను విజయవంతం చేయాలి



అర్వపల్లి : మాట్లాడుతున్న కాంగ్రెస్ జిల్లా నాయకుడు మధుకర్‌రెడ్డి, పాల్గొన్న నాయకులు

అర్వపల్లి : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ, బీసీ కుల గణన సందర్భంగా కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం జరగనున్న సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి, జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి కోరారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, ఎం. పూర్ణచంద్రారెడ్డి, జలేందర్, నిద్ర సంపత్‌నాయుడు, శ్రీధర్, నర్సయ్య, రెడ్యానాయక్, వీరభద్రం, మాదగాని విక్రం, బన్నీ, కిరణ్, ఉదయ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఈ నెల 16న తుంగతుర్తిలో జరిగే కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ కోరారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సభకు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ హాజరవుతారని తెలిపారు.

నాగారం : తుంగతుర్తిలో ఆదివారం జరిగే కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

నూతనకల్ : ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన చేసినందుకు ఎమ్మెల్యే మందుల సామేల్ ఆధ్వర్యంలో తుంగతుర్తిలో ఆదివారం నిర్వహిస్తున్న కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, గుగులోతు కృష్ణ, బాణాల సుదర్శన్‌రెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి బండపల్లి సాగర్, నకిరేకంటి వెంకన్న, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ వైస్‌చైర్మన్‌కు సన్మానం



మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ రాజగోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నాగారం : తిరుమలగిరి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన ఈటూరు గ్రామానికి చెందిన చింతరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గజమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, సీనియర్ నాయకులు కడియం పరమేశ్వర్, పసుపులేటి వెంకట్‌రెడ్డి, యారాల ఇంద్రాసేనారెడ్డి, ఆకుల ప్రతాప్, కడారి సోమయ్య, రాంమూర్తి, పంది శ్రీను, ఎస్‌కె.వలీ, లింగయ్య పాల్గొన్నారు.

జగదీష్‌రెడ్డి సస్పెన్షన్ కాంగ్రెస్ కుట్రపూరిత చర్య



సూర్యాపేటటౌన్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు నలకుంట్ల అయోధ్య



ఆత్మకూర్(ఎస్) : పాతర్లపహాడ్ స్టేజీ వద్ద దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



మద్దిరాలలోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేటటౌన్ : దళిత స్పీకర్‌ను అవమానించారంటూ అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేయడం కాంగ్రెస్ కుట్రపూరిత చర్య అని సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు నల్లకుంట్ల అయోధ్య, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గొండ్రాల అశోక్, న్యాయవాదులు దావుల వీరప్రసాద్ యాదవ్, తలమల్ల హసేన్ అన్నారు. జగదీష్‌రెడ్డి సస్పెన్షన్‌ను ఖండిస్తూ జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో డపుకు మల్లయ్య, తొగటి మురళీ, ఎండి.లతీఫ్, మీలా రమేష్, జేసీ చంద్రమౌళి, మీసాల శ్రీను, రేగట్టే శంకరయ్య, ఊట్కూరి సైదులు, చిప్పలపల్లి చిరంజీవి పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

ఆత్మకూర్(ఎస్) : శాసనసభలో ప్రతిపక్షాల గొంతు నొక్కడానికే అకారణంగా ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేశారని, వెంటనే సస్పెన్షన్ ఎత్తివెయ్యాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూడి నరసింహారావు అన్నారు. జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేసినందుకు నిరసనగా శనివారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొణతం సత్యనారాయణరెడ్డి, బత్తుల ప్రసాద్, కృష్ణారెడ్డి, బెల్లంకొండ యాదగిరి, కసగాని బ్రహ్మంగౌడ్, కోడి రవికుమార్, సానబోయిన సుధాకర్, బషీరుద్దీన్, మల్లారెడ్డి, సుదగాని పాపయ్య, సుందర్ పాల్గొన్నారు.

మద్దిరాల : జగదీష్‌రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మండల కేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సూరినేని నర్సింహారావు, తిరుమల్‌రావు, పాతూరి లింగారెడ్డి, వడ్లాణం మధుసూదన్, కొలగాని వెంకన్న, మాజీ ఎంపీటీసీ అవిలయ్య, శిరంశెట్టి వెంకన్న, దామెర్ల వెంకన్న, వెలుగు వెంకన్న, రేసు వెంకన్న, సూరారపు రాజు, భూతం మల్లయ్య, గోల్కొండ మల్లేష్, అమృతరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ చేసినందుకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, రాధాకృష్ణ, దాసరి శ్రీను, కట్ల నాగార్జున, రణపంగ సైదులు, మామిడి సైదులు, పల్లె సైదులు, శ్రీరాములు, గోపి, సైదా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చీదెళ్లలో సీఎం దిష్టిబొమ్మ దహనం..

రైతుల పక్షాన అసెంబ్లీలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేయడం సరికాదని పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి అన్నారు. శనివారం బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి చీదెళ్ల గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, సోంటి శ్రీను, మోదుగు నర్సిరెడ్డి, బొల్లం నాగరాజు, వెంకటేష్, వెంకన్న, సత్యనారాయణ, కొండమీది వెంకన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ చివ్వెంల మండల పరిధిలోని సేవాలాల్ తండాలో బీఆర్ఎస్ నాయకులు శనివారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు, మహిళలు, వృద్ధుల పక్షాన మాట్లాడిన ఎమ్మెల్యే పట్ల అనుచితంగా వ్యవహరించడం తగదన్నారు. వెంటనే సస్పెన్షన్ ఎత్తి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగులోతు కవిత, అనిల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పెన్‌పహాడ్ : చీదెళ్లలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు, రైతులు



చివ్వెంల : సేవాలాల్ తండాలో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొడుకుపై కేసు కావడంతోనే అసత్య ఆరోపణలు

సూర్యాపేటటౌన్ : తన కొడుకుపై కేసు అయిందన్న కారణంతోనే చివ్వెంల మండలం కుడకుడ గ్రామానికి చెందిన వల్లాల రమణ స్థానిక ఎస్ఐపై అసత్య ఆరోపణలు చేస్తోందని సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి గోడ నిర్మాణం విషయమై వచ్చిన వివాదం వల్ల మార్చి 12న కుడకుడకు చెందిన వల్లాల శివరామకృష్ణ తన ఇంటి సమీపంలోని కొత్తపల్లి శైలజ అనే మహిళపై దాడి చేసి బెదిరించడంతో బాధితురాలు ఎస్ఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో శివరామకృష్ణపై కేసు నమోదు కాగా.. బాధితురాలు కొత్తపల్లి శైలజ ఇంటి వద్దకు ఎస్ఐ వెళ్లి విచారించినట్లు పేర్కొన్నారు. అయితే వల్లాల శివరామకృష్ణ తల్లి వల్లాల రమణ ఎస్ఐ తమను దూషించాడని అసత్య ఆరోపణలు చేస్తోందని తెలిపారు.

ఆత్మకూర్ తహసీల్దార్‌గా హరి కిషోర్‌శర్మ



ఆత్మకూర్(ఎస్) : ఆత్మకూర్ (ఎస్) తహసీల్దార్‌గా మేడిపల్లి హరి కిషోర్‌శర్మ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన వినోద్ కుమార్ గతంలో బదిలీపై కలెక్టరేట్‌కు వెళ్లగా నాటి నుంచి డిప్యూటీ తహసీల్దార్ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. సీసీఎల్ఏ నుంచి బదిలీపై వచ్చిన హరి కిషోర్‌శర్మ బాధ్యతలు స్వీకరించారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థల పరిశీలన

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో సర్వే నంబర్ 98లో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని ఆర్అండ్‌బీ, రెవెన్యూ అధికారులు శనివారం పరిశీలించారు. సర్వే నంబర్ 98లో 20 ఎకరాల 10 గుంటల స్థలాన్ని గుర్తించినట్లు అధికారులు చెప్పారు.

భీంరెడ్డి నర్సింహారెడ్డికి ఘన నివాళి



తిరుమలగిరి : ప్రగతినగర్‌లో బీఎన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తుంగతుర్తి : కొత్తగూడెంలో బీఎన్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీతయ్య, తదితరులు

తిరుమలగిరి : మాజీ పార్లమెంటు సభ్యుడు బీఎన్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుంగతుర్తి మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, పూలే అధ్యయన వేదిక రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య కోరారు. శనివారం తిరుమలగిరిలోని తెలంగాణ చౌరస్తాలో, ప్రగతినగర్‌లో బీఎన్ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందుకూరి సోమయ్య, కడెం లింగయ్య, శేను లింగయ్య, ప్రకాష్, సోమయ్య, నిహారిక పాల్గొన్నారు.

తుంగతుర్తి : పెత్తందారి వ్యవస్థపై పోరాడిన నిస్వార్థ జీవి భీంరెడ్డి నర్సింహారెడ్డి అని మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం బీఎన్ రెడ్డి జయంతి సందర్భంగా కొత్తగూడెంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తాటి విజయమ్మ, సింహాద్రి, కృష్ణ, సైదులు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేస్తున్న దాత జానకిరెడ్డి

సూర్యాపేట : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని యువ నాయకుడు మిర్యాల జానకిరెడ్డి అన్నారు. శనివారం తాళ్లఖమ్మంపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు తన సొంత ఖర్చులతో పెన్నులు, పరీక్ష ప్యాడ్లు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో జానకిరాములు, పాముల విజయ్, గుడిపూడి రాము, లక్ష్మణ్, లింగారెడ్డి, ఉపాధ్యాయుడు ఆడెం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.